ప్రతి అక్షరం ప్రజాహితం


RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -155 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 26 మార్చి 2025

## పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ






అనర్హుల ఏరివేతకు సంబంధించి

చర్యలు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం

ఆధార్, ఆదాయపుపన్ను, ఆర్థిక మంత్రిత్వ శాఖల సమాచారంతో అనర్హుల ఏరివేత కార్యక్రమం

ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వఉద్యోగుల నుంచి రికవరీ

2లో


## ప్రసాదంపై జీఎస్టీ రద్దు

: ప్రకటించిన నిర్మలా సీతారామన్

రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఆర్థిక బిల్లు 2025పై చర్చ

ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు జీఎస్టీ వర్తించబోదని వెల్లడి

ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు వెల్లడి



2లో

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం కు జేపీసీ ఏర్పాటు

ఏప్రిల్ 4వ తేదీతో ముగియనున్న జేపీసీ కాలపరిమితి

గడువు పొడిగిస్తూ తీర్మానం ప్రతిపాదించిన బీజేపీ ఎంపీ పీపీ చౌదరి

వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువు



2లో

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి




## ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ -కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు నిర్దేశం

మేలో తల్లికి వందనం అమలు


2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం

రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి

ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి

విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి

అమరావతి, మార్చి 25 ఆంధ్ర ప్రగతి: ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు- ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ..మిగతాది 2లో...



## ఐటీ, అడ్వాన్స్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

మంత్రి నారా లోకేశ్ సమక్షంలో సిస్కో-ఏపీఎస్ఎస్ డీసీ ఎంఓయూ

ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధి శిక్షణ

విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో కోర్సులు



అమరావతి, మార్చి 25 ఆంధ్ర ప్రగతి: రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటీ, అడ్వాన్స్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటీ సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి మిగతాది 2లో...




## టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచరాజకీయాలు

: పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

పొరుగు రాష్ట్రాల్లో కంటే ఏపీలో పెట్రో ధరలు ఎక్కువగా ఉన్నాయన్న షర్మిల

ఇప్పుడు అధికారంలో ఉన్నందున మాట నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్

2లో

## వేసవి వరకు కాల్ సెంటర్లు

వేసవి నీటి ఎద్దడిపై కార్యాచరణ

మరో లక్ష ఎకరాల్లో అరకు కాఫీ ఉత్పత్తి

కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు




6లో

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

### మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి 25 ఆంధ్ర ప్రగతి: ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.మిగతాది 2లో...



## లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

ఏదో రకంగా జగన్‌ను అరెస్ట్ చేసే కుట్ర

ఎంపి శ్రీకృష్ణదేవరాయలు పై

మండిపడ్డ పేర్నినాని



2లో

# కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి



(మొదటి పేజీ తరువాయి)
కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.
వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పింఛన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం-2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడించారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు- చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్‌లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి చైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారుమే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు- తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు.
కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ

న్యూఢిల్లీ, మార్చి 25 ఆంధ్ర ప్రగతి:
పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అనర్హుల నుంచి రూ. 416 కోట్లు రికవరీ చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఈ పథకంలో అనర్హుల ఏరివేతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ. 6 వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ఈ పథకం ప్రారంభం కాగా, ఇప్పటి వరకు 19 విడతల్లో రూ. 3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100 శాతం ఆధార్ సీడింగ్ పూర్తి చేయగా, ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు ఈ పథకం కింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తెలిపారు.

## ప్రసాదంపై జీఎస్టీ రద్దు

న్యూఢిల్లీ, మార్చి 25 ఆంధ్ర ప్రగతి:
జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు.ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు.అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

### మొత్తం 35 సవరణలకు అనుమతి

## లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లుకు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 25 ఆంధ్ర ప్రగతి:ఆన్ లైన్ ప్రకటనలపై 6 శాతం డిజిటల్ పన్నును రద్దు చేయడంతో పాటు 35 ప్రభుత్వ సవరణలతో ఫైనాన్స్ బిల్లు 2025ను లోక్ సభ ఆమోదించింది. దీంతో బడ్జెట్ ఆమోదం పక్రియ లోక్‌సభలో పూర్తయింది.ఇక రాజ్యసభలో ఫైనాన్స్ బిల్లు పై చర్చ జరగనున్నది. రాజ్యసభ కూడా ఆమోదిస్తే 2025-26 బడ్జెట్ ఆమోదం పక్రియ పూర్తయినట్లే.. 2025 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్పాన్సర్ చేస్తున్న పథకాలకు రూ 5,31,850.21 కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ కేటాయింపు రూ. 4,15,356.25 కోట్లు-మాత్రమే. కేంద్ర ప్రభుత్వ రంగ పథకాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 16.29 లక్షల కోట్లు- కేటాయించారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వాటా, గ్రాంట్లు-, రుణాలు, కేంద్రం ప్రాయోజిత పథకాల కింద విడుదల చేసే మొత్తంతో సహా రాష్ట్రాలకు బదిలీ అయ్యే నిధులు రూ. 25,01,284 కోట్లు-. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు- 4.4శాతంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు- 4.8 శాతంగా అంచనావేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి) రూ. 3,56,97,923 కోట్లు-గా అంచనా వేశారు. జాతీయ గణాంక సంస్థ విడుదల చేసిన ఈ ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల ప్రకారం జీడీపీ రూ. 3,24,11,406 కోట్లు-. అంటే కొత్త ఆర్థిక సంవత్సరంలో జిడిపి 10.1 శాతం ఎక్కువగా ఉంటుందని అంచనా.

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 25 ఆంధ్ర ప్రగతి:
జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది.39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఈరోజు ఆమోదం తెలిపింది.

## టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచరాజకీయాలు : పెట్రో ధరలపై భగ్గుమన్న షర్మిల

అమరావతి, మార్చి 25 ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒక మాట... అధికారపక్షంలో మరో మాట... గత 10 ఏళ్లుగా ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి... రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని షర్మిల మండిపడ్డారు.
“ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 109.60, డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో పెట్రోల్ రూ. 100.86, డీజిల్ రూ. 92.39బీ కర్ణాటకలో పెట్రోల్ రూ. 102.90, డీజిల్ రూ. 88.99బీ తెలంగాణలో పెట్రోల్ రూ. 107.46, డీజిల్ రూ. 95.70గా ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం, ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతోంది” అని షర్మిల వివరించారు. చంద్రబాబు విపక్ష నేతగా ఉన్నప్పుడు లీటరుకు రూ. 17 తగ్గించాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని పెంచారని గుర్తు చేసింది. రెండు పార్టీలు కలిసి ప్రజల నుంచి రూ. 50 వేల కోట్లు వసూలు చేశాయని ఆరోపించారు.
“కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలి. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం” అని షర్మిల స్పష్టం చేశారు.

## ఐటీ, అడ్వాన్స్డ్ కోర్సుల్లో నైపుణ్యాభివృద్ధికి సిస్కోతో ఒప్పందం

నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది.
అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం.
ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో %చీవీూఖ్మీ% పోర్టల్ ద్వారా స్వీయ-అభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయా సంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలను డిజైన్ చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయ-అభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటీ కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే ఉమెన్ రాక్ ఐటీ (డబ్ల్యూఆర్ఐటీ), అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ద ఫీచర్(ఎఫ్‌వైఐఎఫ్) వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేడ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీశ్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

## లిక్కర్ స్కామ్ పేరుతో కుతంత్రాలు

### ఎంపి శ్రీకృష్ణదేవరాయలుపై మండిపడ్డ పేర్నినాని

అమరావతి, మార్చి 25 ఆంధ్ర ప్రగతి: ఏపీలో లేని లిక్కర్ స్కాం పేరు చెప్పి కూటమి ప్రభుత్వం ఏదో ఒక రకంగా తప్పుడు ఆరోపణలతో మాజీ సీఎం వైఎస్ జగన్ ను అరెస్ట్ చేయాలని చూస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎక్సైజ్ శాఖలో ఎండీగా పనిచేసిన వాసుదేవరెడ్డి గతంలో తనను బెదిరిస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తులకు విన్నవించారని.. ఇప్పుడు ఆయనను బెదిరించి తప్పుడు స్టేటెమెంట్ లు తీసుకున్నారన్నారు. అమాయకుల పేర్లు చెప్పి ఏదో ఒక రకంగా జగన్ ను ముద్దయిని చేయాలని చూస్తున్నారన్నారు.. ఏదో ఒక రకంగా జగన్ ను అరెస్ట్ చేయాలనే ఉద్దేశ్యమే వారిలో కనిపిస్తోందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. టీడీపీ గూటికి చేరి చిలక పలుకులు పలుకుతున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో మీ పేరు లేకపోయినా.. ఎవరి పేరు మీద మీరు పెట్టుబడులు పెట్టారో మీ అంతరాత్మను తెలుసన్నారు.. తప్పుడు వాంగ్మూలాలతో కౌరవ సభలో మాట్లాడినంత మాత్రాన జంకేది లేదన్నారు. చిలక పలుకులు పలుకుతున్న కృష్ణదేవరాయలు స్కిల్ స్కాంలో చంద్రబాబుకి ఇచ్చిన ఈడీ, ఐటీ నోటీ-సులపై కూడా మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఏపీలో లిక్కర్ వ్యాపారం జరిగినప్పుడు ఏం తప్పులు జరిగాయని మీరు అనుకుంటున్నారు.. ఆ సమయంలో మీరు వైసీపీలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు మాట్లాడలేదు.. గతంలో డిస్టలరీలకు చెల్లించిన రేటెంత.. ఇప్పుడు చెల్లిస్తున్న రేటెంత..అంటూ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై పేర్నినాని ప్రశ్నల వర్షం కురిపించారు .

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 26 మార్చి 2025








# ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలు నేర్చుకోవాలి






**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:** నంద్యాల క్రాంతి నగర్ నందలి శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఈ విద్యాసంస్థల యందు మంగళవారం నాడు శ్రీ శాంతినికేతన్ స్పోర్ట్స్ మానియా 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల జిల్లా ఏఎస్పీ ఎన్ యుగంధర్ బాబు, శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సూర్యదేవర సుధాకర్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ శ్రీమతి రమ్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల ఏ ఎస్ పి యుగంధర్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు మరియు సమాజం సహకారంతో కల్మషం లేని సమాజాన్ని స్థాపించాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు నైతిక విలువలను నేర్చుకోవాలన్నారు. ఏ విద్యార్థి కూడా సెల్ఫోన్ కు బానిసలు కాకూడదని తెలియజేశారు. అంతేకాకుండా క్రీడలు అనేవి విద్యార్థి మానసిక వికాసాన్ని పెంపొందిస్తాయని, శాంతినికేతన్ విద్యాసంస్థలు నిర్మించిన చక్కని క్రీడా ప్రాంగణాన్ని వినియోగించుకొని క్రీడలను ప్రోత్సహించాలన్నారు. అపజయమే విజయానికి తొలిమెట్టుగా భావించి క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సూర్యదేవర సుధాకర్ మాట్లాడుతూ క్రీడలంటే భౌతికపరమైన ఆనందకరమైన వేడుక లాంటివి అని తెలియజేశారు. అలాంటి క్రీడలు ప్రతి విద్యార్థికి సంపూర్ణమైన సమగ్ర అభివృద్ధికి తోడ్పడతాయి అన్నారు. విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించడమే తమ విద్యాసంస్థల లక్ష్యం అని తెలియజేశారు. ఒక స్పోర్ట్స్ పర్సన్ జయాపజయాలను సాదరంగా ఆహ్వానించాలని, విజయానికి పొంగిపోకుండా అపజయాలకు కృంగిపోకుండా స్థితప్రజ్ఞతను చాటాలని తెలియజేశారు. ఒకసారి అపజయానికి గురైతే నిరోత్సాహపడకుండా రెట్టించిన ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ కష్టపడితే విజయ%శీ% వరిస్తుందని, అలాంటి ఈ క్రీడలు మానసిక వికాసాన్ని పెంచడమే కాక ఒత్తిడిని జయించి ఆత్మహత్యలను నివారిస్తాయంన్నారం. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.








## రుణాలు పొందిన మహిళలు ఆర్థికాభివృద్ధి చెంది ఆదర్శంగా నిలవాలి

**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:
శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా రుణాలను పొందిన మహిళలు ఆర్థికాభివృద్ధి చెంది మరి కొందరికి ఆదర్శంగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని శిల్పా సేవాసమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై 145 నుండి మహిళలకు 22 లక్షల65వేల రూపాయల విలువగల చెక్ లను వారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం కృష్ణాపురం సర్పంచ్ కోటిరెడ్డి,బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... శిల్పా సేవాసమితి ద్వారా అనేక సేవాకార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ, కుట్టుమిషన్ల పంపిణీ, మెహిందీ వంటి వాటిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. మహిళలు స్వంతకాళ్లపై, స్వశక్తితో నిలబడి కుటుంబానికి సహకారంగా ఉంటున్నారని ఇది తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. భవిషత్తులో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ కేవలం మహిళలచే నడుపబడుతున్న సంస్థ అని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రుణాలు పొందిన మహిళలు రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి మరింత నుంది మహిళలకు ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జామియ మసీదు ఇఫ్తార్ విందులో

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్ప రవి.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చ్ 25:
పవిత్ర రంజాన్ మాసంలో నంద్యాల పట్టణం గాంధీ చౌక్ లోని జామియా (జుమ్మా) మసీద్ నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా రంజాన్ పవిత్ర ప్రార్థనలో వారు పాల్గొని అల్లా కృప వల్ల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. వీరితోపాటు కౌన్సిలర్లు సమ్మద్, ఆరిఫ్ నాయక్, కలాం, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా మేధావుల సంఘం నాయకుడు రసూల్ ఆజాద్, వైఎస్ఆర్సిపి నాయకులు దేవ నగర్ బాషా దండే సుధాకర్, జాకీర్ హుస్సేన్, గన్నీ కరీం, ఎమ్మెల్సీ కుమారుడు ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్ల పరిశీలన.



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం మార్చి 25:** నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా మంగళవారం నాడుకర్ణాటక గవర్నర్ శ్రీ థావర్ చంద్ గెహ్లోట్ మంగళవారం నాడు నంద్యాల జిల్లా శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దర్శనం నిమిత్తం శ్రీశైలంలో పర్యటించనున్న సందర్భంగా గవర్నర్ పర్యటించే ప్రదేశాలను జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా స్వయంగా సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి మరియు స్పెషల్ పార్టీ పోలీసు బృందాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తగు సూచనలు చేశారు. అడిషనల్ ఎస్పీ చంద్రబాబు శ్రీశైలం సీఐ జి.ప్రసాదరావు తదితరులున్నారు.

## పేదలకు బాసటగా.. సిఎం రిలీఫ్ ఫండ్.

**శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మార్చి 25: పేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్వగ్రామం వేల్పనూరు గ్రామం నందు నియోజకవర్గానికి చెందిన 58 మంది వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.50 లక్షల విలువైన చెక్కులు, అలాగే సిఎం ఏజేవై పథకం క్రింద ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ. 3లక్షల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## మా అరకు కాఫీ భలే రుచి.!

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:
మా అరకు కాఫీ భలే రుచి, వాసన, చిక్కధనమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం భారత పార్లమెంట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తోటి టీడీపీ ఎంపీ లతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ కాఫీ అద్భుతమైన రంగు, రుచి, చిక్కదనతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆదివాసీ రైతుల కృషితో తయారైన ఈ కాఫీ గింజలు దేశ, ప్రపంచం వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:**
బీసీల సంక్షేమం కోసమే తమ పార్టీ ఆవిర్భవించిందని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనగణనలో కులగణనను చేపట్టాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ శాసనసభ్యులు కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో దాసరి భవన్ నందు రాష్ట్రంలో కుల జన గణనలో- కులగణన ను చేపట్టాలని డిమాండ్ చేస్తూ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరై ప్రసంగిస్తూ దేశంలో 77 సంవత్సరాల పరిపాలన లో నేటికీ దేశఅభివృద్ధి ఫలితాలు అనగారిన వర్గాలకు,దళిత, గిరిజన,మైనార్టీలకు చేరలేదని నరేంద్ర మోడీ అధికారంలోఉన్న పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెడుతూ, నరేంద్ర మోడీ పాలనలో ఒక్క ప్రభుత్వ రంగాన్ని కూడా స్థాపించకుండా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు ధారదత్తము చేసి దోపిడీ చేసేందుకు అనుమతి ఇచ్చారని, విద్యా,ఉద్యోగాలు ఉపాధి కల్పనా రంగాలు దేశ సంపాదన సృష్టించే వారికి అందకుండా పోయాయని, దేశవ్యాప్తంగా నేడు కులగణనపై చర్చ జరుగుతూ ఉంటే ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఈ చర్చ లేకపోవడం బాధాకరమని సామాజిక న్యాయం జరగాలన్నా,చట్టసభల్లో ప్రాతినిత్యం వివరాలు తెలుసుకోవాలన్నా,సామాజిక ప్రజాస్వామ్యం కావాలన్నా, ప్రభుత్వ పథకాల అర్హు లైన అవసరమైన వర్గాలకు చేరాలన్నా,కులగణన ను చేపట్టడమే ఏకైక పరిష్కార మార్గమని తెలియజేశారు. తమ ప్రభుత్వం బీసీల



సంక్షేమం కోసమే పుట్టింది అని గొప్పలు చెప్పుకునే టిడిపి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కులగణన ను ఎందుకు చేపట్టడం లేదో? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ, ఉత్పత్తి,సేవ రంగాల్లో దేశానికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులకు ప్రాతినిత్యము వహిస్తున్న చేతి వృత్తి దారుల సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, ఈ అంశాలపై రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు మద్దతు నివ్వాలని తద్వారా అణగారిన వర్గాలను చైతన్య పరచి ప్రభుత్వం పై వత్తిడి తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ (ఐ) ఏఐసీసీ సభ్యులు కొలనుకొండ శివాజీ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీలు వామపక్ష లౌకిక పార్టీలు కులగలను చేపట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉంటే నరేంద్ర మోడీ కులగలను చేపట్టడానికి సిద్ధం కాకపోవడం శోచనీయమని మరొకవైపు అడ్డదారులు తొక్కి అధికారాల్లోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణనను వ్యతిరేకించే బిజెపి బీసీ ముఖ్యమంత్రులు చేయడం, గిరిజన రాష్ట్రపతిని ఎన్నుకోవడం దేశ ప్రజలను మభ్యపెట్టడానికెనని,కుల గణన పై కమ్యూనిస్టు పార్టీలు పోరాడితే తప్ప ప్రభుత్వాలు స్పందించవని ఇందులో భాగంగా చేతి వృత్తి దారుల సమాఖ్యకు అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ ఐ పార్టీ ఈ అంశంపై సహకరిస్తుందని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, ఐద్వా ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి మాట్లాడుతూ నేడు బిజెపి కులగణన ను చేపట్టకుండా కులగణ న చేపడితే సమాజ ఘర్షణలు తలెత్తి సమాజ విభజన జరుగుతుందని చెప్పడం పక్కదారి పట్టించడం పట్టించడమేనని నిరంతరం బలహీనులపై గిరిజనులపై దళితులపై దాడులు ఉధృతం చేసి అణిచివేసి శాశ్వతం గా తమ పబ్బం గడుపు క్కోవడానికే నని అభివృద్ధి లో సామాజిక, ఆర్థిక కులగణ న ను వెల్లడించాలని చేర్చాలని, మహిళల వెనుకబాటు తనాన్ని కూడా ఈ తెలుసుకోవచ్చని,దేశంలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం కేరళలో ప్రథమ కమ్యూనిస్టు ప్రభుత్వం ఎంఎస్ నంబూద్రీపాద్ ప్రభుత్వం కులగనన చేపట్టడం ద్వారానే విద్యా,సామాజిక వెనుకబాటుతనాన్ని గుర్తించి సరైన చర్యలు తీసుకున్నందువల్లనే అక్షరాస్యతలో,అభివృద్ధిలో దేశంలోనే కేరళ ప్రథమ స్థానం పొందిందని తెలిపారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,మాజీ శాసనమండలి సభ్యులు జల్లివిల్సన్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల నగనని చేపట్టి ధైర్యంగా వివరాలు వెల్లడించడం అభినందనీయమని,దేశంలో కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ స్పందించి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం జరుగుతుందని, నేడు భారతదేశంలో ఔనాన్న,కాదన్నా కుల సామాజిక వ్యవస్థ పై ఆధారపడినటువంటి భారతదేశంలో ఈ అభివృద్ధి పలితాలు అందించాల అందరికీ చెందాలంటే కుల గణన చేపట్టడమే ఏకైక చేపట్టడం ద్వారానే సాధ్యమవుతుందని, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు కళ్యాణకృష్ణ, చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎం.భాస్కరయ్య,సిపి ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బుట్టి రాయప్ప, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు నట రాజ్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. జమలయ్య,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంచదార దుర్గాంబ, ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఫ్సర్,తెలుగు నాడు టి ఎన్ టి యు సి గీత కార్మిక సంఘం నాయకులు వాకా వెంకటేశ్వరరావు, అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి,ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, రాష్ట్ర కోశాధికారి పిచ్చయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు కన్నయ్య గొట్టుముక్కల బాలాజీ, చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య, ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్య, ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగాంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడిపైడయ్య, రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారపు వెంకట్రావు,సి నాగప్ప, రాచాకులశ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్రనాయకులుపి.మాలకొండయ్య, కల్లుగీత కార్మిక కల్లుగీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు కంచర్ల కాశయ్య, శాలివాహన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరాంజనేయులు, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర నాయకులు సింహాద్రి దుర్గారావు, వీధి విక్రయ దారుల సంఘం (ఎ ఐ టీ యు సి )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వర రావు,నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు ఎం కారన్న ఎం రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకులు బాబ్జి పాల్గొని ప్రసంగిస్తూ సంపూర్ణ మద్దతు తెలియజేసారు. అన్ని జిల్లా ల్లో ఈ అంశం పై ఏప్రిల్ 15వ తేది లోపు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వం వత్తిడి తెచ్చేందుకు దశలవారీగా కార్యక్రమం చేపట్టాలని సమావేశం పిలుపునిచ్చింది.

## అంబేద్కర్ విగ్రహం పెట్టకపోవడంతో
# దళిత సంఘాల ఆగ్రహం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25: నంద్యాల పట్టణంలో గత మూడు సంవత్సరాల కాలంగా అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించ లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నంద్యాల పట్టణంలోని ప్రధాన కూడలలో స్థలం కేటాయించి ఏప్రిల్ 14వ తేదీన జయంతి నాటికి ప్రారంభించాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అయితే ఇంతవరకు అంబేద్కర్ విగ్రహానికీ స్థలం కేటాయించకపోవడం దారుణం అన్నారు. భారత రాజ్యాంగా నిర్మాత కు తక్షణమే స్థలం కేటాయించాలని లేనిపక్షంలో దళిత సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కమిషనర్ నిరంజన్ రెడ్డికి తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మాకొక వినతిపత్రం ఇస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. దళిత సంఘాలు మాకు ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ఉన్నందున మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించి జయంతినీ ఘనంగా నిర్వహించాలని దళిత సంఘాలు కోరారు. అదేవిధంగా ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయకపోతే దళిత సంఘాలు సొంత ఖర్చులతో మున్సిపల్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి జయంతి జరుపుకుంటామని తెలియజేశారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజాసంఘాల నేతలు కొమ్ముపాలెం శ్రీనివాస్, లక్ష్మణ్, వెంకటసుబ్బయ్య, బాయికాటి బెనర్జీ, గుర్రం లక్ష్మి, శోభ రాణి, లెజెండ్ శీను తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలి.

## - సిపిఎం నేతల హెచ్చరిక.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:**
రాష్ట్రవ్యాప్తంగా మార్చి 8 నుండి 17 వరకు ప్రజా సమస్యలను సుఖనందుకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలో 13 నుండి 18వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించడం జరిగింది ఈ చైతన్య యాత్రలో వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినందుకు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా కి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి కి సమస్యలను వివరించి ఈరోజు జరిగే కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై చర్చించి చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ హాజరవ్వగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పీ నరసింహ , కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, జైలాన్, శివ ,వీరితో పాటు టిడ్ కో గృహాలలో నివసించే ప్రజలు వైయస్సార్ నగర్, నందమూరి నగర్, బయటిపేట ప్రాంతాల ప్రజలు పాల్గొనడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా




కార్యదర్శి టి రమేష్ కుమార్, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ టిడ్కో గృహాలలో నివసిస్తున్న ప్రజలకు కనీస మౌలిక వసతులైన త్రాగునీరు, డ్రైనేజి కాలువలు, చెత్త తొలగింపు, పిల్లల కోసం అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ఎంపీపీ స్కూల్, వీధిలైట్లను, రేషన్ సరుకుల పంపిణీ వాహనాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలి. ఆశా వర్కర్ ను నియమించాలని, అదేవిధంగా రాత్రిపూట దొంగలు తాకిడి ఎక్కువైందని వాటికి అడ్డుకట్ట వేసేందుకు గేటు ఏర్పాటు చేసి సెక్యూరిటీ గార్డును నియమించాలని, అదేవిధంగా పట్టణంలోని బైటిపేట ప్రాంతంలో నిలిచిపోయిన వరద రక్షణ గోడ పనులను పూర్తి చేయాలని అక్కడ నెలకొల్పుతున్న డంప్ యార్డ్ దుర్గంధం వలన ప్రజలు బయట తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యాల పాలవుతున్నారు. కావున అక్కడ దంపు యార్డును ఎత్తివేయాలని, అదేవిధంగా వైయస్సార్ నగర్, నందమూరి నగర్ లో కాలువలు, రోడ్లు వేయకపోవడం వలన ఇళ్లలో నుండి వచ్చే మురికి నీరు రోడ్లపై ఉండడంతో రోడ్డుపైన వెళ్లే ప్రజలు ముక్కున వేలేసుకొని పోతున్నారు. కాలువలు వేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలి. పట్టణంలోని ప్రధాన సెంటర్లలో వేసవి తాపం నుండి ప్రజలను కాపాడేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి.అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఉండే చోట చలువ పందిళ్లను వేయాలని పై సమస్యలను వెంటనే పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని, ఇప్పటికైనా నంద్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ అదే విధంగా అర్హులైన లబ్ధిదారులందరికీ టిడ్ కో గృహాలను పంచి ఇవ్వాలని లేకుంటే టిడ్ కో గృహాల ను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను, లబ్ధిదారులను సమీకరించి ఆక్రమణ చేస్తామని హెచ్చరించారు.

## తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమం.







ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25: నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానము మరియు నేషనల్ హనీ బీ బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కొత్తపల్లి మండలంలోని పాలెం చెరువు గ్రామంలో తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం.జాన్సన్ అలాగే డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీకృష్ణ అలాగే ఏపీ డి,ఐ టి డి ఏ నాయక్, సర్పంచ్ మసమ్మ అలాగే జడ్పిటిసి సుధాకర్ రెడ్డి మరియు ఇతర వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 25 మంది పాల చెరువు గ్రామస్తులకు ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శాస్త్ర పద్ధతిలో తేనెటీగల పెంపకం మరియు శాస్త్ర పద్ధతిలో తేనెను తయారు చేసుకునే విధానము రైతులకు ఈ ఏడు రోజుల పాటు వివరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాలెం చెరువు గ్రామ రైతులు అలాగే వ్యవసాయ సిబ్బంది పత్రిక విలేకరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె అశోక్ కుమార్,డాక్టర్ కె మోహన్ మోహన్ విష్ణువర్ధన్, డాక్టర్ ఎం శివరామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో చైన్స్ స్నాచింగ్ కు పాల్పడిన ముద్దాయి అరెస్ట్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మార్చి 25:**
నంద్యాల 2 టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో మార్చి 22వ తేదీన ఉదయం 09.00 గంటలపుడు, నంద్యాల టౌన్ ఎన్.జి.వో కాలనీ నందు గల కో-ఆపరేటివే ఫంక్షన్ హాలు దగ్గర పగడాల లక్ష్మి రాజ్యం, భర్త వెంకటేశ్వర్లు అను ఆమె కూరగాయల కొని తన ఇంటివద్దకు వెళ్ళుతుండగా, ఆమె ఇంటి సమీపములో ఒక వ్యక్తి ఆమె వద్దకు వెళ్ళి,కత్తి చూపించి, నీ మెడలోని బంగారు తాళి బొట్టు చైను తీసి ఇవ్వు, లేకుంటే నిన్ను చంపుతాను అని బెదిరించి, ఆమె మెడలోని సుమారి 3.4 తులాల బరువు కలిగి రూ.2,90,000/-ల విలువ గల బంగారు తాళి బొట్టు చైనును బలవంతముగా లాక్కొని, తన మోటార్ సైకిల్ పై వెళ్ళిపోయినాడు.
ఈ కేసు గురించి, నంద్యాల పోలీస్ సూపరింటెండెంట్ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కుమారి మంద. జావళి అల్ఫోన్స్ వారి అధ్వర్యంలో నంద్యాల 2 టౌన్ సిబ్బంది మరియు సీసీఎస్ సిబ్బంది ఈ దొంగతనము గురించి రాబడిన సమాచారము మేరకు నంద్యాల 2 టౌన్ సి.ఐ. ఎస్కే, ఇస్మాయిల్, సి.సి.ఎస్.



సి.ఐ పి. సురేశ్ కుమార్, 2 టౌన్ ఎస్ఐ పి. సుధాకర్ రెడ్డి మరియు వారి సిబ్బంది అయిన హెచ్ సి 1038, ఎస్.కె. ఇబ్రహిం, హెచ్ సి 2880, దాసు, పీసీ s 344, 2944 మరియు 2 టౌన్ సిబ్బంది పిసి s. 2239 అబ్దుల్లా, పీసీ. 2938 మస్తాన్ లు ఈ దినము అనగా 25.03.2025 వ తేదీన మధ్యాహ్నం 2.30 గంటలకు ముద్దాయి అయిన మొట్టి పెద్ద హుస్సేని ఏ యేసు రాజు, వయస్సు 40 సం.లు తండ్రి పేరు లక్ష్మన్న, 28/1052-7ఏ2, సుధాకర్ చర్చి వెనుక, దేవ నగర్, నంద్యాల టౌన్ అనునతడిని అరెస్టు చేయడమైనది. విచారణలో ముద్దాయి ఈ నేరము చేసినట్లు ఒప్పుకొని, ఇంకా నంద్యాల తాలూకా యు పి ఎస్ క్రైమ్ నెంబర్ 97/2025, యు/ఎస్. 304 (2) బి ఎన్ ఎస్ కేసుకు సంబంధించి మార్చి 23వ తేదీన క్రాంతి నగర్ నందు కూడా ఒక మహిళా మెడలోనుంచి ఒక బంగారు చైనును బలవంతముగా దొంగలించినట్లు, నంద్యాల 2 టౌన్ కేసులో దొంగలించిన బంగారు తాళి బొట్టు చైనును ముథూట్ ఫిన్ కేర్ నందు కుదువ పెట్టినట్లుగా ఒప్పుకున్నాడు. సదబు ముద్దాయి చెప్పిన ఒప్పుదల మేరకు అతని వద్ద నుండి ఈ దొంగతనము చేయుటకు ఉపయోగించిన యెరుపు, నలుపు రంగు గల హీరో గ్లామర్ మోటార్ సైకిల్, ఒక చెక్క పిడి కలిగిన ఇనుప కత్తిని మరియు సుమారు 20 గ్రాముల బంగారు చైనును పంచనామా ద్వారా స్వాధీన పరచుకోవడమైనదని నంద్యాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కుమారి మందా జావళి అల్ఫోన్స్ తెలుపడమైనది. పై రెండు కేసులలో రికవరీ చేసిన చోరీ సొత్తు మొత్తం విలువ 5 లక్షల రూపాయలు అవుతుంది.

ఈ దొంగతనము కేసుల రికవరిలో ప్రతిభ కనబరచిన సిబ్బందిని నంద్యాల అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కుమారి మందా జావళి అల్ఫోన్స్ అభినందించడం అయినది. ప్రతిభ కనబరచిన సిబ్బందికి నగదు రివార్డు ఇవ్వడం అయినది.నంద్యాల టౌన్ నందు మహిళలు ఒంటరిగా వెల్లునప్పుడు తగు జాగ్రతలు తీసుకొని, మెడ చుట్టూ చీర కొంగు కప్పుకొని, మెడలోని బంగారు ఆభరణములను కనపడకుండా జాగ్రతగా చూచుకోవాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు తమ వద్దకు అనుమానాస్పదముగా వస్తే, గట్టిగా అరిచి, వెంటనే పక్క వారికి తెలిపి, వారి నుండి తగు రక్షణ పొందాలని తెలియజేయడం అయినది. వెంటనే డయల్-100 వారికి ఫోన్ ద్వారా సమాచారము తెలుపవలసినదిగా తెలుపడమైనది.

# నంద్యాలలో ఘనంగా జరిగిన గ్రామీణ వైద్యుల జిల్లా మహాసభ.

## -ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:**
నంద్యాలలోని వివేకానంద ఆడిటోరియంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రొక్కం నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తెలకపల్లి రాధాకృష్ణయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు,రఘునాథ్,నాగరాజు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, కోశాధికారి నాగ సురేంద్ర, రాష్ట్ర నాయకులు నాగేశ్వరావు ,యాకుబ్, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సంఘం పొందుపరిచిన నియమ నిబంధనల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ మిమ్మల్ని నమ్మి వచ్చిన ప్రజలకు సరియైన చవకైన ప్రాథమిక వైద్యం మాత్రమే పరిధి మేరకు అందించాలని అనునిత్యం ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా మీ సేవలు ఉండాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు రాధాకృష్ణయ్య జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సంఘ నియమ నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం అందజేస్తూ సంఘ సభ్యత్వం తీసుకున్న వారికి మాత్రమే సంఘం నుంచి సహకారం అందిస్తామని అలాగే ప్రతి సభ్యుడు ప్రతినెల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే విజ్ఞాన తరగతులకు హాజరై గ్రామీణ ప్రజలకు చేయదగిన చేయకూడని వైద్య విజ్ఞానంపై శిక్షణ పొందాలని తెలిపారు. పల్లెల్లో పట్టణ మురికివాడల్లో నిబంధనలకు లోబడి ప్రాథమిక వైద్యం అందజేస్తున్న గ్రామీణ వైద్యులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు మెడికల్ షాపులలో పనిచేసేవారు. ఆసుపత్రులలో పనిచేసేవారు నాటు మందుల వారు లాడ్జిలలో మందులు ఇచ్చేవారు మొలలు చికిత్స చేసేవారు కనీస విద్యార్హత లేని వారు ఏ సంఘంలో సభ్యులుగా లేనివారు ప్రభుత్వ శిక్షణకు ఎంపిక కాని వారు ఎలాంటి అర్హత లేని వారు ఎంతోమంది మా పరిధికు రాకుండా తప్పుడు వైద్యం చేస్తున్న వారందరినీ ఆర్ఎంపీలు గా మీడియా సమాజము ప్రచారం చేయడము చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘంలో సభ్యులుగా చేరే గ్రామీణ వైద్యులు పాటించవలసిన నియమ నిబంధనలకు సంబంధించిన కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహానంది అమర్, గడివేముల కృష్ణయ్య, బనగానపల్లె సైపుల్ల, పేరు సోముల మూర్తి, డోన్ వెంకటేశ్వర్లు, బాలసుబ్బయ్య నందికొట్కూరు నాగరాజు, బండి ఆత్మకూరు షరీఫ్, శ్రీనివాసులు వెలుగోడు నాగశేషులు, ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు, ఆత్మకూరు చింతలయ్య, నాగేష్ చాగలమర్రి మాలిక్, ఎర్రగుంట్ల మద్దిలేటి తదితరులతోపాటు సుమారు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 400కు పైగా గ్రామీణ వైద్యులు హాజరయ్యారు.

# నంద్యాలలో భారత రాజ్యాంగ నిర్మాతకు అవమానం..!

## -డా.జి.బాలస్వామి , న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 25:
భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ముసుగు తొలగించకుండా అవమాన పరుస్తారా .? నంద్యాల ప్రధాన కూడలిలో భారతరత్నకు స్థలము దొరకదా.? సామాజిక ప్రజాస్వామ్యమే జాతి జీవనం అని చెప్పిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ముసుగు తొలగించరా.?
వైయస్ రాజశేఖర్ రెడ్డి నాలుగు విగ్రహాలకు ప్రధాన కూడలిలో స్థలము దొరికినప్పుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు విగ్రహానికి ప్రధాన కూడలిలో స్థలం లేదా.?నవభారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి స్థలం లేదేమో.? వైసిపి మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండగా ఆరోజు దళిత సంఘాలు పెద్ద ఎత్తున వ్యతిరేకించాం ఎందుకంటే బొమ్మల సత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద అంతకుముందు దళిత బహుజనులు ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం ఉన్నది. మరల బొమ్మల సత్రం ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద కాంస్య విగ్రహాన్ని పెట్టడాన్ని మేమందరం వ్యతిరేకించాం. ఆ విగ్రహాన్ని నంద్యాల నడిబొడ్డులో ప్రధాన కూడలిలో పెట్టాలని పలు సందర్భాలు నంద్యాల జిల్లా మొట్టమొదటి కలెక్టర్ మనజీర్ జిలాని నీ, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డిని పలు సందర్భాల్లో నిలదీశాం. నిర్లక్ష్యం చేశారు. తన అగ్రకుల అహంకారాన్ని ఇంకోవైపు రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కాలేజీలో భారీ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పుడు భారతరత్న విగ్రహాన్ని స్థాపించడానికి స్థలం దొరకలేదా? నీ అగ్రకుల అహంకారాన్ని చాటుకున్నావు.వీరు అందరూ కూడా అంబేద్కర్ విగ్రహాన్ని ముసుగు తొలగించకుండా అవమానపరిచినారు.రెండున్నర సంవత్సరాల నుండి



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ముసుగు తొలగించి ప్రధాన కూడలిలో ఆమహానుభావుడు విగ్రహాన్ని పెట్టకపోవడం చాలా బాధాకరం. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో మంత్రివర్యులు ఎన్.ఎమ్.డి ఫరూక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు కార్యచరణ నోచుకోలేదు. ఈ విషయాన్ని ప్రస్తుత జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తెలియజేశాం చర్యలు శూన్యం.వచ్చే మాసం ఏప్రిల్ 14 న భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి జరుపుకోబోతున్నాం. కానీ జిల్లా అధికారులకు మున్సిపాలిటీ అధికారులకు స్థల సేకరణ చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నాను. సామాజిక మార్పునకు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత ఆయన విగ్రహానికి ముసుగు తొలగించకుండా ప్రధాన కూడలిలో పెట్టకపోవడం అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.? ఆయన ఒక గొప్ప మానవతావాది సామాజిక ప్రజాస్వామ్యమే జాతి జీవనం అని గొప్పగా చెప్పిన మహానుభావుడు. పీడిత అణగారిన వర్గాల ప్రజలారా ఆలోచన చేయండి. సరిగ్గా 134 సంవత్సరాల పూర్వం జన్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని మనం ఎందుకు స్మరించుకోవాలి! అంబేద్కర్ జీవితం మనకు ఏమీ నేర్పిస్తుంది ఆయన జీవితంలో అడుగడుగునా అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటూ కూడా తన జీవితాన్ని ఎలా ఉన్నత శిఖరాలకు తీసుకొని వెళ్ళవచ్చునో డాక్టర్ అంబేద్కర్ జీవితంలో నుండి మనం నేర్చుకోవచ్చు. అట్లాగే అవమానాలను అవహేళనలను సహిస్తూ ఈదేశం కోసం ఎలా జీవించవచ్చు అనేదానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ఐకాన్. ఈ దేశ చరిత్రలో నిత్య స్మరణీయుడు. స్వాతంత్ర్య పోరాట కాలంలో దేశానికి స్వతంత్రం ఇచ్చేందుకు బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన అనేక సమావేశాలలో ఎలా స్పష్టంగా మాట్లాడాడు మనం ఆయన వైపు చూడవచ్చు. అట్లాగే ఈ దేశం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తనదైన శైలిలో ఎలా పని చేశాడు అర్థం చేసుకోవాలి. ఈ దేశం భవిష్యత్తులో ఎదుర్కోబోయే సమస్యలపై ఎట్లా విస్పష్టంగా హెచ్చరించాడో తెలుసుకోవచ్చు. రేపు జరగబోయే 134 వ జయంతి సందర్భంగా ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయకపోతే. అదే రోజు ప్రతి గ్రామము నుండి పెద్ద ఎత్తున తరలి రండి అధికారులను నిలదీద్దాం.

# స్థానిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి పైడాల మార్చి 25:
పగిడాల, మండలంలో దీర్ఘకాలంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న మురికి కాలువలు, స్మశాన వాటికలు, త్రాగునీరు, రోడ్లు, నీళ్ల ట్యాంకుల నిర్వహణ, తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మండల కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్ డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర లో వచ్చినటువంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోసోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం నాయకులు కే ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి, పక్కిరి సాహెబ్, సిపిఎం నాయకులు జి, హుస్సేన్ అమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ బారాలతో పిల్లల చదువులకు కట్టాల్సిన ఫీజులతో కుటుంబాలు గడవక పేదలు అప్పుల పాలవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు.మండల కేంద్రమైన పగిడాల నుండి నందికొట్కూరుకు ప్రతినిత్యం వేలాదిమంది రాకపోకలు అధ్వానమైన రోడ్డుపై ప్రయాణం సాగిస్తున్నప్పటికీ ప్రమాదాల భయంతో ప్రయాణాలు భారంగా మారిందన్నారు, నిత్యం ఆటోలు, బైకులపై ప్రయాణించే ప్రయాణికులు ప్రమాదాలు బారిన పడిన ఈ ప్రభుత్వానికి కనిపించడం




లేదని వారు విమర్శించారు. గత ఆరు నెలల క్రితం ఎమ్మెల్యే జయ సూర్య గారు రోడ్డు విషయంపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఇంతవరకు రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రానికి ప్రధాన రహదారి అని వెంటనే రోడ్డు వెయ్యాలన్నారు, స్మశాన వాటిక లేక మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు అవస్థలు పడుతున్నారని అన్నారు. మురుగునీటి పారుదల సమస్యలు అనేక కాలనీలో ఉన్నాయి, మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుంది డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడమన్నారు, రేషన్ కార్డులు హెల్త్ కార్డుల సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నాయన్నారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు, దళితవాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం, మహాశక్తి పథకం, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శివరాముడు కి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, బీరమ్మ, నాగమ్మ, చెంచమ్మ, ప్రభావతి, పుష్పావతి, లక్ష్మీదేవి, రాధిక, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుడి పై దాడి హేయమైన చర్య.



ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 25: కొలనుభారతి క్షేత్రం అర్చకుడి పై దాడిచేసి గాయ పరచడం హేయమైన చర్య అని మహానంది క్షేత్రం అర్చక సంగం,మహానంది దేవస్థానం ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ, శంకరయ్య శర్మ, సుబ్బయ్య శర్మ, ప్రకాశం శర్మ,రతయ్య బాబు, రాజు స్వామి, హరహరి శర్మ, మణికంఠ శర్మ,సురేంద్ర శర్మలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఆలయంలో పూజలు నిర్వహించే అర్చకునిపై అక్కడే తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి దాడి చేయడం మంచిది కాదన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసునమోదు చేసి, విదులనుండి తప్పించాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ.




**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చ్ 25:**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముందుగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ. ఈనెల 25 నుంచి 27వరకు మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యత, అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులు, అంగన్వాడీ కేంద్రాల్లో చేయాల్సిన కార్యక్రమాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలను మూడు సంవత్సరాల పిల్లలకు, నవచేతన కార్యక్రమం ద్వారా, తల్లులకు వారి పోషణ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు, ఆదార్ శీలా కార్యక్రమం ద్వారా, వారి సమగ్రత అభివృద్ధి కోసం, ఆట పాటలతో కూడిన విద్య, పోషణ బాల్యా రంభ సంరక్షణ తదితర విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, సావిత్రి, జ్యోతి ఉషారాణి, షాహిన్, మహేశ్వరి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దంతాల శుభ్రతే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష.!




**ఆంధ్ర ప్రగతి మహానంది మార్చి 25:**
మనిషి జీవితంలో దంతాల పరిశుభ్రత ఎంతో కీలకమని, దంతాల శుభ్రతే ఆరోగ్యానికి రక్ష అని గాజులపల్లె వైద్యాధికారి డాక్టర్ వెంకట రెడ్డి,దంతవైద్యులు డాక్టర్ రాజ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దంతవైద్యులు డాక్టర్ రాజా శేఖర్ రెడ్డి నోటి ద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. దంతాలను రోజుకు రెండుసార్లు ఉదయం రాత్రి తప్పనిసరిగా బ్రష్ చేయాలన్నారు. రోజూ ఫ్లాస్ చేయడం, వాష్ ఉపయోగించడం వల్ల దంతాలు ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. పళ్లను ఇష్టానుసారంగా కాకుండా, క్రమ పద్ధతిలో తోముకునేందుకు ప్రయత్నించాలని,అలా చేయడం వల్ల చిగుళ్లు పాడవుకుండా ఉంటాయన్నారు.దంతాలను శుభ్రంగా ఉంచుకుంటే మెదడు ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రజలకు టూత్ పేస్ట్, మౌత్ వాష్ లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మటిస్ట్ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# రాఘవరాజు పల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల మార్చి 25:
తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొలిమిగుండ్ల మండలం, రాఘవరాజు పల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, మూడు రోజులపాటు జయదేవానంద స్వామిచే ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మొదటి రోజు శ్రీమద్రామాయణం విశిష్టతపై ప్రవచనం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ.ఎరికెల రెడ్డి, ఎ.ఆదిరెడ్డి, ఎ.నారాయణ రెడ్డి, ఎ.గంగిరెడ్డి, ఎ.సాయి ప్రతాప్ రెడ్డి, బి. రాంబాబు, బి. రఘురామయ్య, బి. దస్తగిరి, ఎస్.శివాంజనేయులు, ఒ.రామసుబ్బయ్య, ఎ. భాస్కర్ రెడ్డి, ఎ. బాల నాగిరెడ్డి, ఎ. వెంకట్రామిరెడ్డి, ఒ.వెంకట సుబ్బయ్య, ఎస్.రామ్ కుమార్, టి.శ్రీనివాసులు, బి.బాల భూషణ్, యం.శ్రీనివాసులు, ఒ.శ్రీనివాసులు, యం.గోపాల్ రెడ్డి, ఎ.జనార్ధన్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తున్న జిల్లా ఎస్పీ.

-పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి.

-భక్తులకు అసౌకర్యం కలగకూడదు.

-నంద్యాల జిల్లా శ్రీ ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా.



ఆంధ్ర ప్రగతి శ్రీశైలం మార్చి 25:
శ్రీశైలంలో ఉగాది పండుగ సందర్భంగా శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా భద్రత ఏర్పాట్ల పై బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది తో సమావేశం ఏర్పాటుచేసి పలు అంశాలపై సూచనలు చేస్తూ బ్రీఫింగ్ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కేటాయించిన ప్రాంతాలలో భాద్యతయుతంగా విధులు నిర్వహించాలి. భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా సమర్థవంతంగా పని చేయాలన్నారు. మీకు అప్పగించిన విధులలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ చంద్రబాబు, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఉన్నారు.

# మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మార్చి 25: మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద రావు అయ్యాలూరు మరియు పెద్ద కొట్టల గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వాహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల వారు రాజ శేఖర్ మాట్లాడుతూ నీటి వసతి గల రైతులు అందరూ వేసవిలో పెసర, మినుము, కొర్ర పంటలు వేసుకొని నేల పై నిరంతరం పచ్చగా ఉండేట్లు చేయడం ద్వారా నేలలో గల నేలలోని బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వాటి ప్రక్రియ నిరంతరం జరిపి నేలను సారవంతంగా ఉండేట్లు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియ ఇప్పటివరకు నంద్యాల మండలం లో 43% అయ్యిందని ఇంకా మిగిలిన రైతులు త్వరగా చేయించుకోవాలని ప్రభుత్వ పథకాలు, అనగా
1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.పంటల భీమా 3.పంట రుణాలపై వడ్డీ రాయితీ
4.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,5.రాయితీ పై సూక్ష్మ పోషకాలు,6.సూక్ష్మసేద్యం పై రాయితీ,7.పంట రుణాలు8.పెట్టుబడి సాయం. తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నంద్యాల, రెగ్యులర్ శ్రీ బి.రాజ శేఖర్ మండల వ్యవసాయ అధికారి నంద్యాల ఈర్ల ప్రసాదరావు,జిల్లా వనరుల కేంద్రం బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి ముక్తారు భాష రైతు సేవ కేంద్ర సిబ్బంధి అనిల్ కుమార్ రెడ్డి, షర్మిల మరియు మాధురి రైతులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు మార్చి 25: సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ముందు వందలాదిమంది పేదలతో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మండల కార్యదర్శి రత్నమయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు డేవిడ్ మండల నాయకులు సుబ్బరాయుడు రాజు కుళాయి స్వామి రామచంద్రుడు లుమాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10 నుంచి 18 వరకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందని ఇండ్ల స్థలాలుపక్క గృహాలు రోడ్లు డ్రైనేజీ మంచినీరు ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు దళితులకు స్మశాన స్థలాలు ఆరోగ్యశ్రీ కార్డులు పింఛన్లు రేషన్ కార్డులు విద్యుత్తు తదితర సమస్యలను తీసుకురావడం జరిగిందని ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సెంట్లు ఇంటి స్థలం ఐదు లక్షల పక్కా గృహాలు నిర్మించుకోవడానికి హామీ ఇవ్వడం ప్రకటించడం జరిగిందని ఇంతవరకు ఈ సమస్యలపై ఊసే ఎత్తలేదు అని పక్కా గృహాలు నిర్మించుకోవడానికి రెండు లక్షల 50 వేలు మాత్రమే ఇస్తామని మేము నిర్మించలేము అని ప్రకటించడం జరిగింది. అధికారంలోకి రాకముందు సూపర్ సిక్స్ అనేక రకాల పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. పై సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వ భూములు ఎక్కడున్నా పేదలతో ఆక్రమించుకొని ఇల్లు వేస్తామని ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# మధ్యవర్తిత్వం చట్టం రచ్చబండ కు ప్రతిరూపం.!

## -ప్రత్యర్థి పక్షాల మధ్య రాజీమార్గమే ప్రధాన సూత్రం.-కొమ్ముపాలెం శ్రీనివాస్ సామాజిక విశ్లేషకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మార్చి 25:
మధ్యవర్తిత్వ చట్టం 2023, వాణిజ్యపరమైన మరియు ఇతరత్రా వివాదాలను పరిష్కరించడానికి మరియు మధ్యవర్తిత్వ పరిష్కారం ఒప్పందాలను అమలు చేయడానికి మధ్యవర్తిత్వం, ప్రత్యేకించి సమస్థగత మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం మరియు సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది .ఇది మధ్యవర్తులను నమోదు చేయడానికి ఒక సంస్థను కూడా ఏర్పాటు చేస్తుంది. సంఘం మధ్య వర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. మరియు ఆన్లైన్ మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ చట్టంలో 11 అధ్యాయాలు, 10షెడ్యూల్డ్, 65 సెక్షన్లు ఉన్నాయి. దీన్ని ముఖ్య లక్షణాలు మరియు నిబంధనలు, సౌర మరియు వాణిజ్య వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వాన్ని ఒక ప్రాథమిక పద్ధతిగా ప్రోత్సహించడం సులభతరంచేయడం, దానిని మరింత అధికారిక, సమర్థవంతమైన, సామరస్య పూర్వక ప్రక్రియగా మార్చడం, వీటి పరిధి ,.ఈ చట్టం వాణిజ్యపరమైన, వాణిజ్యతర విషయాలతో సహా అనేక రకాల వివాదాలను కవర్ చేస్తుంది, వ్యాజ్యానికి మధ్యవర్తిత్వాన్ని డిఫాల్ట్ ఫ్రీ- కర్సర్ గా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ చట్టం స్వచ్ఛంద వ్యాజ్యానికి ముందు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. కోర్టు విచారణలను ఆశ్రయించే ముందు వివాదాలను పరిష్కరించుకోవడానికి పార్టీలను అనుమతిస్తుంది. మధ్యవర్తిత్వం పరిష్కార ఒప్పందాలు సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908 యొక్క నిబంధనలకు అనుగుణంగాతుది, కట్టుబడి మరియు అమలు చేయబడుతాయి. ఈ చట్టం మధ్యవర్తుల నమోదు కోసం ఒక సమస్థ అందిస్తుంది ఈ చట్టం మధ్యవర్తిత్వా నిద్యహరణను పర్యవేక్షించడానికి మరియు ప్రక్రియలో ఏకరూపతను తీసుకురావడానికి మధ్యవర్తిత్వ మండల ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేస్తుంది...... పంచాయితీ జరుగుతుంది .అనే మాట వినగానే ఊళ్లోని జనమంతా రచ్చబండల దగ్గరకు చేరుతుంటారు .గొడవలను సర్ది చెప్పడం, వివాదాలను పరిష్కరించడం, అనాదిగా మన గ్రామ సీమల్లో సాగుతున్న వ్యవస్థ, గొడవ పడుతున్న ప్రత్యర్థి పక్షాల మధ్య ,గ్రామ పెద్ద లేదా, పెద్దల బృందం మధ్యవర్తిత్వం వహించి రాజీ కుదిర్చి సహయోద్య నెలకొల్పడమే ఈ వ్యవస్థ ప్రధానోద్దేశం,. తాజా పరిణామాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన మధ్యవర్తిత్వ (మీడియేషన్ )చట్టం 2023 ,అంతకు ముందుకు 2021లో తెచ్చిన మధ్యవర్తి పరిష్కార ప్రక్రియ ,రాజీ చట్టం ఈ దిశగా ఒక ముందంజ .తాజా చట్టానికి 1996 నాటి చట్టమే ప్రాతిపదిక ,కోర్టుల పని భారాన్ని తగ్గించే సంకల్పంతో సివిల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడానికి తాజా చట్టాన్ని కేంద్రం ఇటీవలే నోటిపై చేసింది. న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గించడమే సంకల్పం, కోర్టు వ్యాజ్యాలతో జరిగే అతిధి జాప్యం, వ్యయప్రయాసలకు అంతం ,కక్ష దారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం. కోర్టు ప్రమేయం లేని వివాదాల పరిష్కారమే లక్ష్యంగా, మధ్యవర్తిత్వం ఆవిర్భవించింది. ప్రత్యర్థి పక్షాల మధ్య రాజీ కుదిరిచ్చే ప్రక్రియ కూడా ఇదే, వివాదాల పరిష్కారంలో కోర్టుల్లో జరిగే అసాధారణ జాప్యం, అనవసర వ్యయాలకు అడ్డుకట్ట వేసి ,కక్షిదారులకు సాధ్యమైనంత సత్వరంగా న్యాయం అందించేందుకు మధ్యవర్తిత్వం, రాజీ చట్టాలు రూపొందుతూ వస్తున్నాయి. క్రిమినల్ సంబంధిత కానివి, కేవలం సివిల్ పరమైనవి ముఖ్యంగా ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన ఒప్పంద వివాదాల పరిష్కారం ఈ చట్టం పరిధిలోకి వస్తుంది. కోర్టులో కేసు వేయాల్సిన పరిస్థితి ముందస్తుగా ఉభయ పక్షాలు పరస్పర అంగీకారంతో ఓ మధ్యవర్తి ద్వారా వివాద పరిష్కారం,చేసుకోవడానికి చట్టపరంగా వీలు కల్పించడమే ఈ చట్టం ప్రధానోద్దేశం. ఈ చట్టం ప్రకారం,మధ్యవర్తిత్వ ప్రక్రియను 108 రోజుల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ సంబంధిత పక్షాలు అంగీకరించని పక్షంలో ఈ గడువును మరో 180 రోజులు పొడిగించవచ్చు .మధ్యవర్తిత్వ పరిష్కార నిర్ణయాన్ని (అవార్డు) కోర్టులలో సవాలు చేయాలంటే, అవినీతి లేదా మోసం కారణాలపై మాత్రమే వివాదములోని పార్టీలకు అందుకు చట్టం వీలు కల్పిస్తుంది. మధ్యవర్తిత్వంలో ఇరుపక్షాలకు కుదిరిన ఒప్పందంపై,మధ్యవర్తిత్వ అవార్డు కాపీని (నకలు పత్రాన్ని) స్వీకరించిన 90 రోజుల తర్వాత, న్యాయస్థానం మరోలా నిర్ణయిస్తే తప్ప, అవార్డును సవాలు చేయడం కుదరదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని కోర్టుల్లో మధ్యవర్తిత్వాన్ని ప్రవేశపెట్టాలని హైకోర్టు ఆదేశించిందని ఈమధ్య కాలంలో సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాలతో, మధ్యవర్తిత్తంపై న్యాయవాదులకు మరియు ఎన్జీవోలకు, ఐదు రోజులపాటు సాంకేతిక అంశాల పైన శిక్షణ తరగతులు నిర్వహించారు.

# వేసవి వరకు కాల్‌సెంటర్లు



అమరావతి, మార్చి 25 ఆంధ్ర ప్రగతి : వేసవి నీటి ఎద్దడిపై సీఎం చంద్రబాబు ఆయా జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో కాల్‌సెంటర్లు పెట్టుకోవాలని.. తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీళ్ల సమస్యలపై జీపీఎస్ రియల్ టైమ్ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు కలెక్టర సదస్సులో ఆదేశించారు.
వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు ఎక్కడైనా సరే తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం వేసవి కాలం పూర్తయ్యేవరకు జిల్లాలో తాత్కాలిక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచినీళ్ల సమస్య ఎక్కడైనా తలెత్తినా దాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించి పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను అన్నింటిని నీటితో నింపాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు తాగునీరు అందించే ఏర్పాట్లకు సంబంధించి ఎక్కడా కూడా నిధులకు కొరత లేదని, జిల్లా కలెక్టర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వేసవి నీటి ఎద్దడి ఎదుర్కోవడంలో హేతుబద్ధంగా పనిచేయాలని, అప్పుడే ప్రజలు మన పనులను హర్షిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కలెక్టర్ల సమావేశంలో పీఎం సూర్య ఘర్ పథకంపై కూడా సీఎం చంద్రబాబు సమీక్షించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆ ప్రకారం ఈ ఏడాది ఏపీలో 20 లక్షల రూఫ్ టాఫ్ సోలార్ యూనిట్లు- ఏర్పాటు- చేసే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ విషయంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తమ ప్రభుత్వంలో బడుగుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పీ4లో భాగంగా సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. డ్వాక్రా, మహిళా సంఘాల ద్వారా పేదలను గుర్తించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదాన్ని ముందుకు తీసుకొచ్చామన్నారు. గిరిజన సంక్షేమంలో భాగంగా అరకు కాఫీని ప్రోత్సహించాలని నిర్ణయించామని సీఎం తెలిపారు. వచ్చే ఐదేళ్లలో అదనంగా లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని నిర్ణయించామన్నారు. కాఫీ సాగులో అంతరపంటగా వేసే నల్ల మిరియాలు, స్ట్రాబెర్రీ, అవకాడో, యాపిల్, జీడి వంటి పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు.
గిరిజన ఉత్పత్తుల పరిరక్షణకు అవసరమైతే డ్రోన్ -టె-క్నాలజీని వాడుకోవాలన్నారు. సేంద్రియ సేద్యానికి అరకులో మంచి అవకాశాలు ఉన్నాయని సీఎం చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వనరులు ఉన్నాయని, ఆదివాసీల్లో చైతన్యం లేకే వెనకబడి ఉన్నారని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో సొంత ఇల్లు లేని వారు ఎవరూ ఉండకూడదని సీఎం నిర్ణయించారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇచ్చేలా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. పట్టణాల్లో రెండు సెంట్లు-, గ్రామాల్లో 3 సెంట్లు- చొప్పున ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు.

# ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాలు

## తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం



హైదరాబాద్, మార్చి 25 ఆంధ్ర ప్రగతి : తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. ఓ వైపు ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తున్నాయి.. ఓ వైపు ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు.. రెండు మూడు రోజుల నుంచి తగ్గిన ఉష్ణోగ్రతలతో కాస్త ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అలాగే.. కొన్ని ప్రాంతాల్లో ద్రోణి ప్రభావంతో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.. తెలంగాణలో 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశ ముందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ ఛత్తీస్ ఘడ్ నుండి మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక మీదుగా ఉత్తర కేరళ వరకు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు తెలంగాణలో పొడి వాతావరణం ఉంటుంది.. ఆ తరువాత క్రమేపి రెండు నుండి మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా అదిలాబాద్ లో 38.3 కనిష్టంగా హైదరాబాద్ లో 33.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్ లలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆదిలాబాద్..38.8, నిజామాబాద్..37.8, భద్రాచలం..37.2, ఖమ్మం..37.2, మహబూబ్ నగర్..35.6, నల్లగొండ..35.5, రామగుండం..35, మెదక్..34.6, హనుమకొండ..34.5, హైదరాబాద్..33.6 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. ఏపీలో ఠారెత్తిస్తున్న ఎండలు..
మంగళవారం ఏపీలోని 52 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. నేడు శ్రీకాకుళం జిల్లా -8, విజయనగరం జిల్లా-10, పార్వతీపురంమన్యం జిల్లా-12, అల్లూరి సీతారామరాజు జిల్లా-6, కాకినాడ-5, తూర్పుగోదావరి-6, ఏలూరు-2, ఎన్టీఆర్ జిల్లా 3 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉంది. సోమవారం అనంతపురం జిల్లా నాగసముద్రంలో 39.9ళీ%జ%, వైఎస్సార్ జిల్లా అట్లూరు 39.8, చిత్తూరు జిల్లా నింద్ర 39.7ళీ%జ%, నంద్యాల జిల్లా దొర్నిపాడు 39.6ళీ%జ%, ప్రకాశం జిల్లా గుంటుపల్లి 39.2 అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.. అలాగే మూడు మండలాల్లో వడగాల్పులు వీచాయి. వేసవి అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం సూచించింది.



# సెంట్రల్ కాంట్రాక్ట్‌లో రోహిత్, విరాట్‌కు డిమోషన్

## త్వరలో బీసీసీఐ వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లు

దేశవాళీ క్రికెట్ ఆడనందున టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను బీసీసీఐ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అయితే ఇటీవల కాలంలో శ్రేయస్ దేశీయ టోర్నీలు, అంతర్జాతీయ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 రన్స్ బాది భారత్ తరఫున ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను బీసీసీఐ మళ్లీ పునరుద్ధరించనున్నట్లు తెలుస్తోంది. ఏ ఆటగాడు అయినా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రావాలంటే ఒక నిర్దిష్ట క్యాలెండర్ ఇయర్‌లో మూడు టెస్టులు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడాలి. శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్ లో 11 మ్యాచ్‌లు ఆడాడు. కాబట్టి సెంట్రల్ కాంట్రాక్ట్‌లో అతడ్ని తీసుకోవచ్చని తెలుస్తోంది. అయితే టీమ్ఇండియా హెడ్ కోచ్ గంభీర్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వంటివారు అంగీకారం తెలిపితేనే శ్రేయస్‌కు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉంది. భారత మహిళల జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్‌లను బీసీసీఐ సోమవారం ప్రకటించింది. మరికొద్ది రోజుల్లో టీమ్ ఇండియా పురుషుల జట్టు కేంద్ర కాంట్రాక్ట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఏం కేటగిరీలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజా అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పేశారు. దీంతో వారి సెంట్రల్ కాంటాక్ట్ కేటగిరీ కేటాయింపులపై బీసీసీఐ సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రాను %ఎా%ం కేటగిరీలో కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఏ కేటగిరీలో ఉన్న అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. అలాగే టీమ్ఇండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ వన్డే, టీ20ల్లో రెగ్యులర్ ప్లేయర్‌గా ఉన్నాడు. ఇప్పటివరకు 14 టెస్టులు కూడా ఆడాడు. అన్ని ఫార్మాట్లలోనూ బ్యాట్, బాల్‌తో ఫర్వాలేదనిపిస్తున్నాడు. ఈ క్రమంలో అక్షర్ పటేల్‌ను బీ కేటగిరీ నుంచి ఏకి ప్రమోట్ చేసే అవకాశం ఉంది. యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తన గ్రేడ్ బీ కాంట్రాక్ట్ నుంచి పదోన్నతి పొందుతాడా లేదా చూడాలి. ఈ క్యాలెండర్ ఇయర్‌లో 7 టెస్టులు ఆడిన పేసర్ ఆకాశ్ దీప్, 3 మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్‌ను గ్రూప్ సీలో చేర్చే అవకాశం ఉంది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో రాణించిన నితీశ్ కుమార్ రెడ్డి కూడా ఈ సారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు అవకాశం ఉంది. శార్దుల్ ఠాకూర్, రుతురాజ్ గైక్వాడ్ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. కానీ ఈ ఏడాది వారు సెంట్రల్ కాంట్రాక్ట్ పొందేందుకు కనీస మ్యాచ్‌లను ఆడలేదు. దీంతో వారికి ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్‌లు దక్కుతాయా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# పంజాబ్ కింగ్స్ విజయం

**శ్రేయాస్ త్రుటిలో సెంచరీ మిస్ -పోరాడి ఓడిన గుజరాత్**



అహ్మదాబాద్: ఉత్కంఠ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్‌లో శుభారంభం చేసింది. శ్రేయాస్ అయ్యర్ (42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్స్‌లతో 97 నాటౌట్) బ్యాట్‌తో చెలరేగితే.. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన పేసర్ విజయ్‌కుమార్ వైశాక్ (3-0-28-0) వ్యూహాత్మకంగా ప్రత్యర్థి జోరును అడ్డుకొన్నాడు. దీంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 11 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌పై ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 243/5 స్కోరు చేసింది. ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 47), శశాంక్ సింగ్ (16 బంతుల్లో 44 నాటౌట్) రాణించారు. సాయి కిశోర్ 3 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో గుజరాత్ ఓవర్లన్నీ ఆడి 232/5 స్కోరు మాత్రమే చేసింది. సాయి సుదర్శన్ (74), బట్లర్ (54), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (46) పోరాటాలు వృథా అయ్యాయి. అర్ష్‌దీప్ రెండు వికెట్లు పడగొట్టాడు. శ్రేయాస్ అయ్యర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.



### ఆఖర్లో.. అలా..:

ఛేదనలో గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్, కెప్టెన్ గిల్ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యంతో అదిరే ఆరంభాన్నిచ్చారు. అయితే, ధాటిగా ఆడుతున్న గిల్‌ను మ్యాక్సీ క్యాచవుట్ చేయడంతో.. ఆరు ఓవర్లకు గుజరాత్ 61/1తో నిలిచింది. అనంతరం బట్లర్‌తో కలిసి సుదర్శన్ స్కోరు బోర్డును నడిపించాడు. ఈ క్రమంలో 10వ ఓవర్‌లో సుదర్శన్ అర్ధ శతకం పూర్తి చేసుకోగా.. గుజరాత్ స్కోరు సెంచరీ దాటింది. క్రీజులో కుదురుకొన్న బట్లర్ మ్యాక్సీ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో గేర్ మార్చాడు. అయితే, సుదర్శన్‌ను అర్ష్‌దీప్ అవుట్ చేయడంతో.. రెండో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అనంతరం క్రీజులోకి వచ్చిన రూథర్‌ఫోర్డ్ కూడా ధాటిగా ఆడడంతో టైటాన్స్ గెలుపు ఖాయమనిపించింది. కానీ, 15 ఓవర్‌లో వైశాక్ బౌలింగ్‌కు రావడం మ్యాచ్ గతిని మార్చింది. బ్యాటర్‌కు అందకుండా వ్యూహాత్మకంగా బంతులేసిన వైశాక్.. పరుగుల జోరుకు కళ్లెం వేశాడు. జెన్సన్ కూడా అతడినే అనుసరించడంతో క్రమంగా సాధించాల్సిన రన్‌రేట్ పెరిగింది. విజయానికి 18 బంతుల్లో 57 పరుగులు కావల్సి ఉండగా.. జెన్సన్ బౌలింగ్‌లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్న బట్లర్ బౌల్డ్ అయ్యాడు. ఆఖరి ఓవర్‌లో గుజరాత్ గెలుపునకు 27 పరుగులు కావాల్సిన దశలో.. తెవాటియా (6), రూథర్‌ఫోర్డ్‌ను అవుట్ చేసిన అర్ష్‌దీప్ పంజాబ్‌ను గెలిపించాడు.

# విప్రజ్ నిగమ్ వల్లే ఓడాం

## లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్



యువ ప్లేయర్ విప్రజ్ నిగమ్ అసాధారణ బ్యాటింగ్‌తోనే గెలవాల్సిన మ్యాచ్‌లో ఓటమిపాలయ్యామని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో వైజాగ్ వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఒక్క వికెట్ తేడాతో ఓటమిపాలైంది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో అనవసర తప్పిదాలతో లక్నో మూల్యం చెల్లించుకుంది. ఢిల్లీ లోయార్డర్ సంచలన బ్యాటింగ్‌తో తీవ్ర ఒత్తిడికి గురైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రిషభ్ పంత్.. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుంటామని చెప్పాడు. 'మా టాపార్డర్ బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ఈ వికెట్‌పై ఇది మంచి స్కోర్. జట్టుగా మేం ప్రతీ మ్యాచ్‌లో సానుకూల అంశాలను తీసుకుంటాం. ప్రతీ మ్యాచ్‌లో తప్పిదాల నుంచి గుణపాఠం నేర్చుకుంటాం. బేసిక్స్ తగ్గట్లు సరిగ్గా ఆడితేనే టీమ్ భవిష్యత్తు కూడా బాగుంటుంది. ఆరంభంలోనే మేం వికెట్లు తీసాం. కానీ ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని మాకు తెలుసు. ఢిల్లీకి రెండు కీలకమైన భాగస్వామ్యాలు దక్కాయి. స్టబ్స్, అషుతోష్‌తో పాటు మరో కుర్రాడు(విప్రజ్ నిగమ్) అద్భుతంగా ఆడాడు. అతనే అసాధారణ బ్యాటింగ్‌తో మా విజయవకాశాలను దెబ్బతీసాడు. మేం ఇంకాస్త మెరుగ్గా మా ప్రణాళికలను అమలు చేయాల్సింది. మేం ఒత్తిడికి లోనయ్యాం. ఇప్పడిప్పుడే సెట్ అవుతున్నాం. ఈ మ్యాచ్‌లో మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో లక్ కూడా కీలక పాత్ర పోషించింది. మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశం చేజారింది. అయితే క్రికెట్‌లో ఇవన్నీ సహజమే. ఇలాంటి వాటిపై ఫోకస్ పెట్టకుండా మెరుగ్గై క్రికెట్ ఆడాలి.'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు. ఆఖరి ఓవర్‌లో మోహిత్ శర్మను స్టంపౌట్ చేసే అవకాశాన్ని రిషభ్ పంత్ చేజార్చాడు. ఈ స్టంపౌట్ చేసి ఉంటే ఢిల్లీ ఆలౌటై.. లక్నో గెలిచేది. ఈ మ్యాచ్ ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో 8 వికెట్లకు 209 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 19.3 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగులు చేసింది. అషుతోష్ శర్మ (31 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 66 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. విప్రజ్ నిగమ్(15 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 39), ట్రిస్టన్ స్టబ్స్(22 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు.

# అవేశ్ ఖాన్‌కు ఫిట్ సర్టిఫికేట్..

## లక్నో క్యాంప్‌లో చేరేందుకు సిద్ధం



%ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ గ్రెయింట్స్ జట్టు నుంచి గురించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. లక్నో శిబిరంలో చేరడానికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవేష్ ఖాన్(కు ఫిట్ సర్టిఫికేట్ ఇచ్చింది. మోకాలి గాయంతో బాధపడుతున్న ఈ పేసర్ బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో కోలుకున్నాడు. అయితే 28 ఏళ్ల ఈ ఆటగాడు త్వరగా కోలుకుని మార్చి 24న సోమవారం నాడు వైద్య పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాడు. దీంతో అతను తిరిగి క్రికెట్‌లో సందడి చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ ఫ్రాంచైజీ కోసం దాదాపు మూడు ఆటలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది.అవేశ్ 2025 జనవరి నుంచి ప్రొఫెషనల్ క్రికెట్‌లో పాల్గొన లేదు. బెంగళూరులో తన చికిత్స పూర్తి చేసుకున్న అవేశ్, ఇప్పుడు లక్నో సూపర్ గ్రెయింట్స్ క్యాంప్‌లో చేరేందుకు సిద్ధమయ్యాడు. అయితే, అతను లక్నో జట్టులో ఎప్పుడు చేరుతాడనేది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఈ సీజన్‌లో రిషబ్ పంత్ నాయకత్వంలోని జట్టు మార్చి 27న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కీలక మ్యాచ్ ఆడనుంది. అక్కడ అవేశ్ ఆడతాడా లేదా అనే దానిపై జట్టు నిర్ణయం తీసుకోనుంది.ఈ సీజన్‌లో లక్నో సూపర్ గ్రెయింట్స్ జట్టుకు అనేక ఆటగాళ్లు గాయాలతో బాధపడుతున్నారు. ఇది ఫ్రాంచైజీకి పెద్ద సవాలని చెప్పవచ్చు. జట్టులో అత్యంత ముఖ్యమైన బౌలర్ అయిన మొహ్సిన్ ఖాన్ ఈ సీజన్‌లో భాగంగా అందుబాటులో లేరు. 2025 నుంచి అతను తప్పించబడగా, శార్దుల్ ఠాకూర్‌ను ఆయన స్థానంలో నియమించారు. మోహ్సిన్ ఖాన్‌ను తప్పించి, లక్నో జట్టు కొత్త సభ్యులతో మెరుగైన ప్రదర్శన సాధించాలని ఆశిస్తోంది. అంతేకాదు మయాంక్ యాదవ్ 11 కోట్ల రూపాయలకు అయిన ఈ ఆటగాడు, గాయంతో బాధపడుతున్నాడు. మరోవైపు ఆకాష్ దీప్ కూడా కొన్ని మ్యాచ్‌లకు మిస్ కావచ్చని తెలుస్తోంది.

# కొత్త ఛైర్మన్ .. సెబీ సభ్యుల ఆస్తుల వెల్లడికి ప్రతిపాదన



సెబీ కొత్త ఛైర్మన్ గా బాధ్యతలు తీసుకుని నెల రోజులు కూడా గడువకముందే తానేంటో చూపిస్తున్నారు తుహిన్ కాంత పాండే( భారత స్టాక్ మార్కెట్లను ముందుకు తీసుకువెళ్లేందుకు చకచకా చర్యలు తీసుకోవడమే కాకుండా సెబీ లో పారదర్శకు పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెబీ ఛైర్మన్ పాండే సూపరంటూ మార్కెట్ వర్గాల్లో ప్రశంసలు వెల్లివిరుస్తున్నాయి. తాజాగా సెబీ సభ్యుల ఆస్తుల వెల్లడికి ప్రతిపాదించారు పాండే. సెబీ బోర్డు సభ్యులు, అధికారుల ఆస్తులు, అప్పుల వివరాలు తెలియజేసేలా సమగ్ర నిబంధనలపై సమీక్ష నిర్వహించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయబోతున్నారు.అదానీ గ్రూప్ వ్యవహారంలో సెబీ మాజీ ఛైర్‌పర్సన్ మాధవిపురి బచ్‌పై గతంలో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారుల లావాదేవీల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు పాండే తెలిపారు. దీనివల్ల ఇక మీదట అధికారులు, ఇతర సెబీ సిబ్బంది తమ ఆస్తులు, అప్పులు, పెట్టుబడులకు సంబంధించి వివరాల వెల్లడి చేయాల్సి ఉంటుంది. సిబ్బంది పరస్పర విరుద్ధ ప్రయోజనాల నిబంధనలపై కమిటీ క్లారిటీ ఇవ్వబోతోంది.సెబీపై మరింతగా విశ్వాసం పెంపొందించాలంటే ఈ నిబంధనలను సమీక్షించాలని పాండే కృతనిశ్చయంతో ఉన్నారు. అంతేకాదు బోర్డు సభ్యులు, అధికారుల నైతిక ప్రవర్తన, జవాబుదారీతనం, పారదర్శకతను నెలకొల్పాలన్నదే ఈ కమిటీ ఉద్దేశమని పాండే స్పష్టం చేశారు.

**ఏటీఎం సేవలు మరింత ప్రియం... మే 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు!**

ఏటీఎం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఎందుకంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజుల పెంపునకు ఆమోదించింది. ఇకపై ఆర్థిక లావాదేవీల కోసం ఏటీఎంలపై ఆధారపడే వినియోగదారులు వారి ఉచిత లావాదేవీ పరిమితిని దాటిన తర్వాత అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. మే 1 నుంచి కొత్త ఏటీఎం నిబంధనలు అమల్లోకి రానున్నాయి.
ఆర్‌బీఐ ఇంటర్‌చేంజ్ ఫీజులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇకపై ఇతర బ్యాంకు ఏటీఎంలో డబ్బులు విత్‌డ్రా చేస్తే అదనంగా డబ్బులు కట్టాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీలకు రూ. 2, ఆర్థికేతర లావాదేవీలకు రూ. 1 మేర ఇంటర్‌చేంజ్ ఫీజు పెంపునకు ఆర్‌బీఐ ఆమోదించింది. ఈ కొత్త ఛార్జీలు మే 1 నుంచి అమల్లో రానున్నాయి. పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు తమ వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయని వాదించిన వైట్-లేబుల్ ఏటీఎం ఆపరేటర్ల అభ్యర్థనల మేరకు ఆర్‌బీఐ ఈ ఛార్జీలను సవరించాలని నిర్ణయించింది.ఏటీఎం ఇంటర్‌చేంజ్ ఫీజు అంటే ఒక బ్యాంకు ఏటీఎంను వేరే బ్యాంక్ కస్టమర్ ఉపయోగిస్తే ఆ బ్యాంకుకు చెల్లించాల్సిన ఫీజు. సాధారణంగా ఇది మొత్తం లావాదేవీలో 1 శాతం ఉంటుంది. ఇప్పుడు ఆర్‌బీఐ ఈ ఫీజుల్ని సవరించడంతో ఇంటర్‌చేంజ్ రూ. 17 నుంచి రూ. 19కు పెరిగింది. ఖాతా బ్యాలెన్స్‌ల తనిఖీ వంటి సేవలకు రూ. 6 నుంచి రూ. 7కు పెంచారు. ప్రస్తుతం మెట్రో ప్రాంతాల్లో ఒక బ్యాంకు కస్టమర్ ఇతర బ్యాంకు ఏటీఎంలను నెలలో ఐదు సార్లు ఫ్రీగా వాడవచ్చు. నాన్ మెట్రో ప్రాంతాల్లో నెలకు 3 ఉచిత అవకాశాలు మాత్రమే ఉంటాయి. ఈ పరిమితులు దాటితే ఇంటర్‌చేంజ్ ఫీజు పడుతుంది. ఇక ఇండియాలో డిజిటల్ చెల్లింపుల విలువ 2014 ఆర్థిక సంవత్సరంలో రూ. 952 లక్షల కోట్లుగా ఉందని ప్రభుత్వ డేటా పేర్కొంది. అయితే, 2023 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య రూ.3,658 లక్షల కోట్లకు పెరిగింది.



# వార్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు...
# క్షమాపణలు చెప్పిన రాజేంద్ర ప్రసాద్



నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ నెల 28న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో మేకర్స్ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నాడు హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసీస్ మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథిగా విచ్చేశాడు.

అయితే, రాబిన్‌హుడ్ ఈవెంట్‌లో వార్నర్‌పై సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మాజీ క్రికెటర్‌ను ఉద్దేశించి నటకిరీటి చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. దీంతో నెటిజన్లు ఆయనపై దుమ్మెత్తిపోశారు. ఈ నేపథ్యంలో తాను వార్నర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజేంద్ర ప్రసాద్ స్పందించారు. తాను ఆ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే సారీ అని అన్నారు.

"నా ప్రాణానికి ప్రాణమైన తెలుగు ప్రేక్షక దేవుళ్లు అందరికీ నమస్కారం. మొన్న రాబిన్‌హుడ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డేవిడ్ వార్నర్ మీద నా నోటి నుంచి అనుకోకుండా ఓ మాట దొర్లింది. అది నేను ఉద్దేశపూర్వకంగా చేసింది మాత్రం కాదు. నా గురించి మీకు తెలియనిది కాదు. ఆ ఫంక్షన్‌కి వచ్చే ముందు మేమంతా కలిసున్నాం. ఎంత అల్లరి చేశామంటే... నితిన్‌ని, అతడ్ని (వార్నర్ ని) మీరంతా నా పిల్లల్లాంటోళ్లు అన్నా.

అనేసి ఊరుకోకుండా నేను వార్నర్‌ని గట్టిగా వాటేసుకొని నువ్వు యాక్టింగ్‌లోకి వస్తున్నావ్‌గా రా నీ సంగతి చెప్తా అన్నా. దానికి మీరు క్రికెట్‌లోకి రండి మీ సంగతి చెప్తా అని



వార్నర్ అన్నాడు. ఇలా చాలా అల్లరి చేసి ఆ ఫంక్షన్‌కి వచ్చాం. ఏది ఏమైనా ఐ లవ్ వార్నర్. ఐ లవ్ హిజ్ క్రికెట్. అలానే వార్నర్ మన సినిమాల్ని.. మన యాక్టింగ్‌ని చాలా ఇష్టపడతాడు. నాకు తెలిసి మేము ఒకరికి ఒకరం బాగా క్లోజ్ అయిపోయాం. ఏది ఏమైనా జరిగిన సంఘటన మీ మనసుల్ని బాధ పెట్టి ఉంటే నన్ను క్షమించండి. నేను ఉద్దేశపూర్వకంగా అన్నది కాదు. అయినా కూడా నేను సారీ చెబుతున్నా. అలాంటిది ఇంకెప్పుడూ జరగదు. జరగకుండా చూసుకుందాం" అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు.



# జాట్ సర్ ప్రైజ్ కోసం ఇస్మార్ట్ పాప

బాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిన యాక్షన్ మూవీ 'జాట్' లో ఒక్కొక్కటిగా ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ బైటకు వస్తున్నాయి. సన్నీ డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి ఇప్పటికే భారీ క్రేజ్ ఏర్పడింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు థమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి ఈ చిత్రంలో క్రేజీ విలన్‌గా రణ్‌దీప్ హుడా లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో పాటు, ఇటీవల విడుదలైన ట్రైలర్ కూడా ట్రేండింగ్ లో నిలిచింది. సయామీ ఖేర్, రెజీనా కసాండ్రా, వినీత్ కుమార్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తుండగా.. బాక్సాఫీస్ వద్ద సన్నీ డియోల్ కి ఇది ఓ మాస్ రీ ఎంట్రీ అవుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.ఇక తాజా అప్‌డేట్ ప్రకారం టాలీవుడ్ ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఈ సినిమాలో ఓ స్పెషల్ ఐటెమ్ సాంగ్‌లో నటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చిత్ర బృందం ఒక స్పెషల్ మాస్ నెంబర్ రూపొందించిందట. బాలీవుడ్ స్టార్ హీరో మూవీగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నభా కనిపించడం ఆమె కెరీర్‌కి కొత్త దిశగా మారవచ్చునన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇస్మార్ట్ శంకర్ అనంతరం ఆమెకు సరైన సక్సెస్ రాలేదు. దీంతో ఈ స్పెషల్ సాంగ్ ద్వారా అటు బాలీవుడ్‌లో, ఇటు సౌత్‌లో తిరిగి ఫోకస్ లోకి వచ్చేందుకు ఇది బెస్ట్ ఛాన్స్ కావొచ్చని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కరోనా తర్వాత ఒకసారి రోడ్డు ప్రమాదానికి గురై సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న నభా, ఇటీవలే 'డార్లింగ్' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆ సినిమా పెద్దగా ఆకట్టుకోలేకపోయింది.దీంతో మరోసారి గ్లామర్‌కు ప్రాధాన్యత ఇచ్చే పాత్రలవైపు ఆమె ఫోకస్ పెంచింది. ఇప్పుడు జాట్ మూవీ ఐటెమ్ సాంగ్‌తో వచ్చిన ఈ అవకాశాన్ని నభా ఎంతవరకు వినియోగించుకుంటుందనేదే ఆసక్తికరంగా మారింది. ఈ సినిమాను ఏప్రిల్ 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయనున్నారు. మాస్ యాక్షన్, హారర్ థ్రిల్ మిక్స్‌తో వస్తున్న ఈ సినిమాలో అన్ని కమర్షియల్ అంశాలూ బలంగా ఉన్నట్లు ఇప్పటికే విడుదలైన కంటెంట్ ఆధారంగా తెలుస్తోంది. నభా నటేష్ స్పెషల్ సాంగ్ కూడా సినిమాకి హైలైట్ అవుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మరి ఈ పాటతో నభాకు మళ్లీ క్రేజ్ వస్తుందా.. లేదంటే మరో గ్లామర్ గెస్ట్ గా మిగిలిపోతుందా అన్నది రిజల్ట్ తర్వాత తేలనుంది.



# ప్రభాస్ కు ఫిదా అయిపోయా మాళవిక మోహనన్

ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానన్న మాళవిక

కేరళ భామ మాళవిక మోహనన్ దక్షిణాదిన హీరోయిన్ గా మంచి గుర్తింపును తెచ్చుకుంది. 2013లో మలయాళ సినిమా 'పెట్టం పోలె'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మాళవిక... మలయాళం, తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో నటించింది. ప్రస్తుతం తెలుగులో ప్రభాస్ కు జోడీగా 'ది రాజాసాబ్' సినిమాలో నటిస్తోంది. దీనికి తోడు 'సర్దార్ 2' అనే తమిళ సినిమా చేస్తోంది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసల వర్షం కురిపించింది. ప్రభాస్ మంచితనం, సహృదయతకు ఫిదా అయిపోయానని చెప్పింది. ప్రభాస్ వంటి గొప్ప వ్యక్తితో నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపింది. ఈ సినిమాలో ఛాన్స్ రావడాన్ని లక్కీగా భావిస్తున్నానని... ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటానని చెప్పారు. మరోవైపు హారర్ కామెడీ థ్రిల్లర్ గా 'ది రాజా సాబ్' తెరకెక్కుతోంది.

# బాలీవుడ్ నిర్మాతలు తెలుగు చిత్ర పరిశ్రమను చూసి నేర్చుకోవాలి

**: సన్నీ డియోల్**





ప్రముఖ బాలీవుడ్ నటుడు సన్నీడియోల్ టాలీవుడ్‌లో స్థిరపడాలని ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటీనటులను గౌరవించే విధానం తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు.సన్నీ డియోల్... టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో 'జాట్' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర ప్రమోషన్ ఈవెంట్ లో సన్నీడియోల్ మాట్లాడుతూ, టాలీవుడ్ నిర్మాతల నుంచి బాలీవుడ్ నిర్మాతలు ఎన్నో విషయాలు నేర్చుకోవాలని సూచించారు. దక్షిణాదిలో నటీనటులను గౌరవించే విధానం, సినిమా నిర్మాణంలో వారికున్న స్పష్టత బాలీవుడ్‌కు ఆదర్శనీయమని ఆయన అభిప్రాయపడ్డారు.టాలీవుడ్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో నచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని దక్షిణాది చిత్రాల్లో నటించాలని ఉందని సన్నీడియోల్ అన్నారు. ఒకప్పుడు బాలీవుడ్‌లో దర్శకులు చెప్పినట్లు నిర్మాతలు చేసేవారని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని, కమర్షియల్ అంశాలకే ప్రాధాన్యతనిస్తుండటంతో ప్రేక్షకులు బాలీవుడ్ సినిమాలపై ఆసక్తి కోల్పోయారని ఆయన విశ్లేషించారు.సన్నీడియోల్ నటిస్తున్న 'జాట్' చిత్రంలో సయామీ ఖేర్, రెజీనా కథానాయికలుగా నటిస్తున్నారు. రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.

# పవన్‌కళ్యాణ్ గురువు కన్నుమూత : హుసైనికి పవన్ నివాళి

%చెన్నై: ప్రముఖ సినీ నటుడు, కరాటే మాస్టర్ షిహాన్ హుసైని(60) మంగళవారం తుదిశ్వాస విడిచారు. ఎపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఆయన మార్షల్ ఆర్ట్స్‌లో ఆయన శిక్షణ ఇచ్చారు. అయితే తన గురువు మృతికి పవన్‌కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వద్ద శిక్షణ తీసుకున్న రోజులను పవన్ గుర్తు చేసుకున్నారు. మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుసైని తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యానని పవన్ అన్నారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల క్రితమే తెలిసిందని.. విదేశాలకు పంపించి వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేస్తానని చెప్పినట్లు పవన్





పేర్కొన్నారు. ఆయన్ని కలిసేందుకు ఈ నెల 29న వెళ్లాలని అనుకున్నానని.. కానీ ఈలోపే ఇలా జరిగిపోయిందని బాధపడ్డారు.

తనకు ఎంతో నియమ నిబంధనలతో శిక్షణ ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. తొలుత శిక్షణ ఇచ్చేందుకు హుసైని ఒప్పుకోలేదని.. ఎంతో బతిమాలితే ఒప్పుకున్నారనే విషయాన్ని వెల్లడించారు. తెల్లవారుజామునే వెళ్లి.. సాయంత్రం వరకూ అక్కడ శిక్షణ పొంది బ్లాక్‌బెల్ట్ సాధించినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎంతో స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేసేవారిని అన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. మరణానంతరం ఆయన దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం ఆయన ఆలోచన దృక్పథాన్ని వెల్లడించిందన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.




# నా కెరీర్‌లో బెస్ట్ మూవీ 'రాబిన్‌హుడ్'



%హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల జంటగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ రాబిన్‌హుడ్. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్‌తో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను. రాబిన్‌హుడ్ జర్నీ వండర్‌ఫుల్‌గా జరిగింది. ఇందులో హీరో శారీరక బలం కంటే మానసిక బలం గొప్పదని నమ్మే వ్యక్తి. సినిమాల్లో ఫస్ట్ 20 నిమిషాలు హీరో క్యారెక్టర్‌ను పరిచయం చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమా నితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. –ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ప్రయత్నించి వార్నర్‌ని ఢిల్లీలో కలిసే ఏర్పాటుచేశారు. ఆయన కథ విని ఈ సినిమాకు వెంటనే ఓకే చెప్పారు. ఇందులో శ్రీలీల క్యారెక్టర్ చాలా ఫన్నీగా ఉంటుంది. ఆ క్యారెక్టర్‌లో చాలా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. –ప్రొడ్యూసర్స్ మొదట పుష్ప సినిమాలో కేతికతో ఒక స్పెషల్ నెంబర్ చేయాలని అనుకున్నారు. కానీ అప్పుడు కుదరలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం ఉన్నప్పుడు కేతిక అయితే బాగుంటుందని అనుకుని ఈ సాంగ్ చేయించాం. –ఇక భవిష్యత్తులో తప్పకుండా చిరంజీవితో సినిమా చేస్తాను"అని అన్నారు